## సజావుగా రెండో దశ ర్యాండమైజేషన్




సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల పరిశీలకుడు సంజయ్‌కుమార్ మిశ్రా

మూసాపేట(దేవరకద్ర), నవంబర్ 18: దేవరదక్ర రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో శనివారం ఈవీఎం, వీవీప్యాట్‌ల రెండో దశ ర్యాండమైజేషన్ సజావుగా కొనసాగింది. ఎన్నికల సాధారణ పరిశీలకుడు సంజయ్‌కుమార్ మిశ్రా, కలెక్టర్ జీ. రవినాయక్ సమక్షంలో ఎమ్మెల్యే అభ్యర్థుల ప్రతినిధుల ఎదుట ఈవీఎంల 2వ విడత ర్యాండమైజేషన్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన సిబ్బంది కేటాయిచామన్నారు. ఎన్నికల్లో ప్రజలు ప్రశాతంగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమై భద్రత ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి నటరాజ్, శ్రీనివాసులు, సిబ్బంది, ఆయా అభ్యర్థుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే ఆల సతీమణి ఆల మంజుల
- భూత్పూర్ మండలంలో ఇంటింటి ప్రచారం



వెల్కిచర్లలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఆల మంజుల

భూత్పూర్, నవంబర్ 18 : బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సతీమణి ఆల మంజుల అన్నారు. శనివారం మండలంలోని వెల్కిచర్ల, మద్దిగట్ల గ్రామాల్లో ఆమె విస్తృతంగా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ గడిచిన రెండు పర్యాయాలు పేద ప్రజల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారని, వీటితో ప్రతి కుటుంబం లబ్ధిపొందిందన్నారు. రానున్న కాలంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆసరా పెన్షన్లను పెంచనున్నారన్నారు. రూ.400లకే గ్యాస్ సింలిండర్, సౌభాగ్యలక్ష్మి పేరుతో ప్రతి ఒక్కరికి బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆమె వివరించారు. రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, దళితబంధు పథకాలు ప్రజలకు ఎంతో లబ్ధిచేకూర్చాయని తెలిపారు. లబ్ధిదారులు మరవకుండా కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గెలిస్తేనే ఈ పథకాలు సజావుగా ముందుకు సాగుతాయని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, రైతుబంధు మండల అధ్యక్షుడు నర్సింహాగౌడ్, ముడా డైరెక్టర్లు చంద్రశేఖర్‌గౌడ్, సాయిలు, మాజీ సర్పంచులు సత్తూర్ నారాయణగౌడ్, మనెమోని సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

కొత్తకోట, నవంబర్ 18 : ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నేతల ఇంటింటా ప్రచారం నిర్వహించారు. శనివారం మండలంలోని వివిధ గ్రామాలతోపాటు పట్టణంలోని పలు వార్డుల్లో ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా జెడ్పీ వైస్‌చైర్మన్ వామన్‌గౌడ్ మాట్లాడుతూ 93 లక్షల నిరుపేదలకు సన్న బియ్యం, కేసీఆర్ బీమా వంటి పథకాలు అందుతాయన్నారు. కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ చెన్న కేశవరెడ్డి, ఎంపీపీ గుంతమౌనిక, వాసుదేవారెడ్డి, కొండారెడ్డి, రాములుయాదవ్, పద్మ, తిరుపతయ్య, నాగన్నసాగర్, రామ్మోహన్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి, బాబురెడ్డి, భాస్కర్, ప్రసన్నలక్ష్మి, సంధ్య, శ్రీను, యాదయ్యసాగర్ పాల్గొన్నారు.



కొత్తకోట : 6వ వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

### మదనాపురంలో..

మదనాపురం, నవంబర్ 18 : మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో శనివారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికి తిరుగుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తు, సంక్షేమ పథకాలు అందిస్తున్న బీఆర్ఎస్ పార్టీ కారుగుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. కార్యక్రమంలో దేవరకద్ర నియోజక వర్గ మహిళా అధ్యక్షురాలు జయంతి, ఎంపీపీ పద్మావతి, జడ్పీటీసీ కృష్ణయ్య, మండల అధ్యక్షురాలు అనురాధ, మాజీ మహిళా అధ్యక్షురాలు అర్చన, మాజీ అధ్యక్షుడు రాములు, సర్పంచులు శ్రీనివాసులు, శ్రావణి, శారధ, నాయకులు రమేష్, విష్ణు, కృష్ణ, శాంతమూర్తి తదితరులు పాల్గొన్నారు.



మదనాపురం: గోవిందహళ్లి గ్రామంలో ..

### దేవరకద్రలో..

దేవరకద్ర, నవంబర్ 18: కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని శనివారం ఆ పార్టీ శ్రేణులు దేవరకద్ర మండల కేంద్రంతో పాటు, ఆయా గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యేగా ఆల వెంకటేశ్వర్ రెడ్డి గెలుపొందిన తర్వాత చేసిన అభివృద్ధిని వివరిస్తూ, ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలను, కుటుంబాల వారిగా పొందిన లబ్ధిని గుర్తు చేస్తూ కారు గుర్తుకు ఓటు వేసి మరో సారి ఎమ్మెల్యేగా ఆల వెంకటేశ్వర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అదేవిధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసే మ్యానిఫెస్టో ప్రతాలను అందజేస్తూ ఈసారి ప్రభుత్వం ఏర్పా టు అయిన తర్వాత అమలు చేసే పథకాలను వివరిస్తూ ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పురేందర్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ వెంటే ఉంటాం..

మూసాపేట(అడ్డాకుల), నవంబర్ 18 : అడ్డాకుల మం డల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన వారు బీఆర్ఎస్ వెంటే ఉంటామని ప్రకటించారు. శనివారం మం డల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో జడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డి సతీమణీ, పెద్ద మునగల్‌చేడ్ సర్పంచ్ విజయలక్ష్మి దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి మద్దతూగా కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాని ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులంతా మాకు సహాయం చేసిన ఎమ్మెల్యే, జెడ్పీటీసీ, ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఎప్పటికీ మరిచిపోమని, మేమంతా ఆల వెంకటేశ్వర్‌రెడ్డికే ఓటు వేస్తామని ప్రకటించారు. విజయలక్ష్మి, పార్టీ శ్రేణులు మాట్లాడు తూ బీఆర్ఎస్ ఎప్పటికి మీకు అండగా ఉంటుందని చె ప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



అడ్డాకుల: మండల కేంద్రంలో ప్రచారం చేస్తున్న నాయకులు



దేవరకద్ర మండల కేంద్రంలో..

## 20న గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళనం

కొత్తకోట, నవంబర్18: పట్టణంలోని బీపీఆర్ గార్డెన్‌లో ఈనెల 20న గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు సంఘం నాయకులు నర్సింహాగౌడ్, వెంకటన్నగౌడ్, ఆనంద్‌గౌడ్, తిరుపతయ్యగౌడ్ శనివారం ప్రకటనలో తెలిపారు. సమ్మేళనానికి నియోజకవర్గ గౌడ కులస్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## జాతీయ స్థాయి సదస్సుకు ఎంపిక

కొత్తకోట, నవంబర్ 18 : కర్ణాటక రాష్ట్రం మైసూర్‌లో ఈనెల 21, 22వ తేదీల్లో నూతన బోధన పద్ధతులపై జరిగే జాతీయ సదస్సుకు వనపర్తి జిల్లా నుంచి కొత్తకోట మండలం రామకృష్ణాపురం ప్రధానోపాధ్యాయుడు మురళీకృష్ణ ఎంపికయ్యాడు. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం నలుగురు ఉపాధ్యాయులు ఎంపిక కాగా జిల్లా నుంచి మురళీ కృష్ణ ఎంపికైనట్లు తెలిపారు. సదస్సుకు ఎంపికైన మురళీ కృష్ణను ఎంఈవో కృష్ణయ్య, ఏఎంవో మహానంది, రవీంద్రాచారి , ఉపాధ్యాయులు అభినందించారు.

## విద్యార్థులకు భద్రత కల్పించాలి

- ఆర్జేడీ విజయలక్ష్మి

జడ్చర్లటౌన్, నవంబర్18 : విద్యార్థులకు వ్యక్తిగత భద్రత కల్పించాల్సిన బాధ్యత అందరిదని విద్యాశాఖ ఆర్జేడీ విజయలక్ష్మి అన్నారు. శనివారం జడ్చర్ల మండలం పోలేపల్లి జడ్పీహైస్కూల్, కావేరమ్మపేట ప్రాథమిక పాఠశాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. సమాజంలో ఎదురవుతున్న అసాంఘిక కార్యక్రమాల నుంచి పిల్లలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందిరిపై ఉందన్నారు. ప్రతి రోజు తమ పిల్లలతో కనీసం ఒక గంట సమయాన్ని గడపాలని తల్లిదండ్రులను సూచించారు. బడిలో నేర్చుకున్న పాఠాలపైన హోంవర్క్ గురించి విద్యార్థులతో చర్చించాలన్నారు. విద్యార్థుల నైపుణ్యాలను పరిశీలించి వారి ఆసక్తులను అడిగి తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో మంజులాదేవి, సీఎంవో బాలుయాదవ్, సెక్టోరియల్ అధికారి గోవర్ధన్ గౌడ్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన విద్యనందించాలి

పాలమూరు, నవంబర్ 18 : స్థానిక ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం పిల్లల కోసం అనే అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జి సెక్రటరీ సంధ్యారాణి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యా కమిషనర్ పిల్లల కోసం తొలిమెట్టు అనే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టారు. సాంఘిక ఉద్యమం, విద్యావ్యవస్థ పటిష్టం చేయడంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి వెనుకబడిన విద్యార్థులకు విద్యను అందించాలని తెలిపారు. అదేవిధంగా పిల్లలలో నమోదు చేసుకున్న వలంటీర్లకు పాఠశాలలకు కేటాయింపు ఉత్తర్వూ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు జి.స్వాతి, శ్రీనివాసులు, శ్రీహరి పాల్గొన్నారు.